
రామకృష్ణాపూర్ : టీడీపీ పట్టణ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాల్క సుమన్


భీమారం : బీఆర్ఎసలో చేరిన ముదిరాజ్ యువకులు


చెన్నూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి యజ్ఞం కొనసాతుంది..

- జైపూర్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ప్రచారం
- గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం
- సుమన్ ప్రచారంలో గులాబీమయమైన గ్రామాలు
- వేలాల మల్లికార్జున ఆలయంలో పూజలు చేసిన సుమన్
- గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీని తలపించిన సుమన్ ప్రచారం

జైపూర్, నవంబర్ 26: తెలంగాణలో అభివృద్ధి యజ్ఞం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రామారావుపేట, ఇందారం, నర్సింగాపూర్, కిష్టాపూర్, నర్సింగాపురం, వేలాల, శివ్వారం గ్రామాల్లో మాజీ మంత్రి బోడ జనార్దన్, బీఆర్ఎస్ నాయకులు అందుగుల శ్రీనివాస్‌తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాలకు వచ్చిన సుమన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజల ఘనస్వాగతం చూస్తుంటే విజయోత్సవ ర్యాలీని తలపిస్తున్నట్లు సుమన్ పేర్కొన్నారు. గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో కాంగ్రెస్ నాయకులపై సుమన్ నిప్పులు చెరిగారు. నాలుగు సంవత్సరాల 11 నెలల్లో కనపడని కాంగ్రెస్ లీడర్లు సూట్ కేసులతో వచ్చి లీడర్లను కొంటున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాలుగా అడ్రస్ లేని వివేక్ ఓట్ల కోసం కోట్లు పట్టుకొని చెన్నూర్‌లో అడుగుపెట్టాడన్నారు. డబ్బు సంచులతో ప్రజలను మోసం చేయడానికి వచ్చిన అ వివేకిని ఎట్టి పరిస్థితుల్లో ఓడగొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదింటి బిడ్డ కావాలా..? సూటుకేసులతో వచ్చి లీడర్లను కొంటున్న పెత్తందారులు కావాలా? ప్రజలే తేల్చాలన్నారు. సూటుకేసులతో వచ్చి లీడర్లను అంగ్రాస్ పాటలో కాంగ్రెస్ నాయకులు కొంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఆగమాగం కాకుండా అన్ని ఆలోచించాచి ఓటు వేయాలని పేర్కొన్నారు. ప్రజలు మరోసారి కేసీఆర్‌ను ఆదరిస్తే ప్రతి ఇంటికీ రూ.400కే సిలిండర్, రైతుబంధు ఎకరానికి 16వేలు, పేదమహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు 3000 నగదు, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా 15లక్షల వైద్యం, తెల్లరేషన్ కార్డు దారులకు ఐద లక్షల బీమా అందించనున్నట్లు తెలిపారు. రామరావుపేటలో నిర్వహించిన ప్రచారంలో ఇందారం, రామరావుపేట పెద్దచెరువును మిని ట్యాంక్ బండ్ చేస్తానని హామీ ఇచ్చారు. రామారావుపేట గ్రామస్తుల 60యేళ్ళ కల చెరువు కట్టపై డబుల్ రోడ్డు పోయిన ఎన్నికల్లో హామీ ఇవ్వగా రూ.2.8 కోట్లతో పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కటిక కాంగ్రెస్‌ను నమ్మేది లేదని,కారు గుర్తుకు ఓటేసి బాల్క సుమన్‌ను గెలిపిస్తామని నర్సింగాపూర్, కిష్టాపూర్ గ్రామస్తులు ముక్తఖంఠంతో తెలిపారు. వేలాల గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గట్టు మల్లన్న సాక్షిగా కారు గుర్తుకే ఓటు వేస్తామని వేలాల గ్రామ ప్రజలు తేల్చిచెప్పారు. రూ. 2.20 కోట్లతో వేలాల గట్టు మల్లన్న రోడ్డు నిర్మాణం పూర్తిచేసినట్లు తెలిపారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పలు గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో కాంగ్రెస్ పార్టీల నుంచి వచ్చిన యువకులను కండువాలకు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడి సునీత, మండల పార్టీ అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, సీనియర్ నాయకులు రిక్కుల మధూకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఆర్నె సమ్మయ్య, వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కార్యకర్తలున్నారు.


జైపూర్ : ఇందారంలో బాల్క సుమన్‌కు గొర్రెపిల్లను, గొంగలిని బహూకరించిన యాదవకులసంఘం నాయకులు


చెన్నూర్ రూరల్ : నాగాపూర్‌లో..

**రేవంత్ రెడ్డిని నమ్ముకుంటే ఉన్నది అమ్ముకున్నట్లే -రెండు వాఖ్యాలతో ఖాళీ అయిన కాంగ్రెస్**

చెన్నూర్ రూరల్, నవంబర్ 26: రేవంత్ రెడ్డిని నమ్ముకుంటే ఉన్నది అమ్ముకునుడే అని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. చెన్నూర్ మండలంలోని సోమన్‌పల్లి, చాకెపల్లి, నాగాపూర్, బీరెల్లి, పొక్కూర్, సుందరశాల, కొమ్మెర, దుగ్నెపల్లి, ఆస్నాద్ గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి రైతుల వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలు, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామనడంతో రాష్టంలో ఆ పార్టీ ఖాళీ అయి దుకాణం బంద్ అయిందని అన్నారు. ఈ వ్యాఖ్యాలపై రైతులే కాకుండా మహిళలు, యువకులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు అందరు ఆలోచిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పొరపాటున అధికారంలోకి వస్తే పరిస్థితులు ఎలాం ఉంటాయోనని భయపడుతున్నారని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో కాంగ్రెస్ పాలన మాకు వద్దు అంటు వ్యాపారవేత్తలు, కుల సంఘాలు, మహిళా సంఘాలు ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మాణాలు చేసుకుంటున్నారని అన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో కాకా కుటుంబం మోసపూరితమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని విప్ సుమన్ పేర్కొన్నారు. అక్రమ ఆస్తులు కలిగి ఉన్న వివేక్‌పై చట్టపరంగా దాడులు జరిగినవని, దాడులకు బీఆర్ఎస్ పార్టీకి , సీఎం కేసీఆర్‌కు గాని ఎలాంటి సంబందం లేదని వివరించారు. ఓటమి భయంతో వివేక్ రోజు ప్రెస్ మీట్‌లు పెట్టి తపుడు ప్రచారాలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, చెన్నూర్ మండలాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్నాద్ మండలంగా ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ సుమన్‌ను గ్రామస్తులు సన్మానించారు. నేడు చెన్నూర్ పట్టణంలో జరిగే కేటీఆర్ రోడ్ షోకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మంత్రి బాపు. జడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, రైతు బందు సమితి నాయకులు రత్న సమ్మిరెడ్డి, సర్పంచులు అన్నల మానస, అయిత పార్వతి, కుక్కడపు నరేందర్, ఎంపీటీసీ ఇనగంటి వసంత వెంకటేశ్వర్‌రావు, అయిత సురేశ్‌రెడ్డి, తాళ్లపెల్లి కిరుణ్ రెడ్డి, అన్నల తిరుపతి, బండారి సత్యనారాయణ, చెరుకు తిరుపతి రెడ్డి, తాటి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..


కోటపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న యువకులు

**భీమారం మండలంలో..**

భీమారం, నవంబర్ 26 : భీమారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం కొనసాగుతున్నది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తమరెడ్డితో పాటు సర్పంచ్‌లు గద్దెరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జర్పుల రాజ్ కుమార్ నాయక్, ముదిరాజ్ యువత, వార్డు సభ్యులు, మహిళలు, పెద్ద సంఖ్యలో ప్రచారం చేశారు. మద్దికల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఓడెటి బలరాంరెడ్డితో పాటు, ఆత్కూరి రాము, చింతం తిరుపతి ప్రచారంలో పాల్గొన్నారు. కొత్తపల్లిలో జలంపల్లి సమ్మయ్య, కలగూర లింగయ్య, ఆకుదారి స్వామి, రాజన్న, కలగూర రమేశ్, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు.

**బీఆర్ఎస్‌లో చేరిన 100 మంది ముదిరాజ్‌లు..**

భీమారం, నవంబర్ 26 : భీమారం మండల కేంద్రానికి చెందిన 100 మంది ముదిరాజ్ యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తం రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సరోత్తమారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పెండ్యాల సాయిలు, ఆకుల జీవన్, సుంకరి సారయ్య, సుంకరి యశ్వంత్, సుంకరి శేఖర్, పెడ్యాల నరేశ్, పెండ్యాల శంకర్, సుంకరి లింగయ్య, యాదగిసాయి, సుంకరి రమేశ్, నలిమల వెంకటేశ్, దబ్బెటి శ్రీకాంత్, పిట్టల సాయి, బొంతల వినయ్, బొంతల భార్గవ్, ఈ కార్యక్రమంలో సుంకరి భూమేశ్, సుంకరి గోపాల్, సుంకరి ప్రకాశ్, మహిళ నాయకులు రాలు దాసరి కళవతి, గుడిమల్ల వెంకటమేస్త్రీ, బీఆర్ఎస్ యూత్ నాయకులు వేముల శ్రీకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

కోటపల్లి, నవంబర్ 26 :కోటపల్లి మండలకేంద్రంలో యువకులు బాల్క సుమన్ తరపున ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు రాళ్లబండి శ్యామ్‌సుందర్, కామ సధాకృష్ణ, పడాల సాయి కిరణ్, కాశెట్టి శ్రీకృష్ణ, కర్ణాటకపు స్వామి, శ్రీశైలం, చింత మహేందర్, కాటేపల్లి రాకేశ్, ఆయిటిపాముల లక్ష్మణ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నూర్‌లో ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం**

చెన్నూర్, నవంబర్ 26: చెన్నూర్ పట్టణంలో అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీను, జోడు శంకర్, దోమకొండ అనిల్, తుమ్మ రమేశ్, వేముల శారద, మేడ స్రవంతి, పెండ్యాల స్వర్ణలత, మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మానికరౌతు శంకర్, ఖాజాఖంరొద్దీన్, రుద్రభట్ల సంతోష్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, జాడి తిరుపతి, నాయిని సతీశ్, అరీఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులే బుద్ధి చెపుతారు..**

చెన్నూర్ రూరల్, నవంబర్ 26: కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకలే బుద్ధి చెప్పుతారని మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు అన్నారు. మండలంలోని ఆస్నాద్, సోమన్‌పల్లి, సుందరశాల, చాకెపల్లి, నాగపూర్ గ్రామాల్లో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అదేశాల మేరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామికి నాలుగున్నర ఏండ్ల దాకా చెన్నూర్ నియోజకవర్గం ఒక్క సారి కూడా గుర్తుకు రాలేదా ? అని ప్రశ్నించారు. కాకా ఫ్యామిలీ పదవులకు ఆశపడే ఫ్యామిలీ అని అన్నారు. బెల్లంపల్లిలో వినోద్, చెన్నూర్‌లో వివేక్ ఇద్దరు గుండా రాజకీయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఆస్తులను కాపాడుకోవడం కోసం వీళ్లకు పదవులు కావాలని, ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధితో వీళ్లకు పనిలేదని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మడం లేదని, రేవంత్ చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని వివరించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడానికి ముఖ్య నేతలతో ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్‌కు 20 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. బాల్క సుమన్‌కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తామని పలు కాలనీ వాసులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపు రెడ్డి, ఎంపీటీసీ ఇనడంటి వసంత వెంకటేశ్వర్ రావు, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, నాయకులు నరసింహచారి, ఇంగిలి రవి తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి మండలంలో..**

మందమర్రి రురల్, నవంబర్ 26: మందమర్రి మండలంలో ఆదిల్ పేట్‌లో ఎంపీపీ గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు**

రామకృష్ణాపూర్,నవంబర్ 26: చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీలోని తన స్వగృహంలో సుమారు 500 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మందమర్రి పట్టణానికి చెందిన టీడీపీ టౌన్ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం, అధికారిక ప్రతినిధి సురేందర్, మహిళా కార్యదర్శి రసూల్ బీ పలు వార్డుల అధ్యక్షులు బీఆర్ఎస్‌లో చేరు. గద్దెరాగడికి చెందిన కూనారపు మల్లేశ్, 8వ వార్డు కౌన్సిలర్ అలుగుల శ్రీలత సత్తయ్య సమక్షంలో తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు 50 మందికి ఎమ్మెల్యే బాల్క సుమన్ కండువాలు కప్పిఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోడ జనార్థన్, అందుగుల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ అలుగుల శ్రీలత సత్తయ్య పాల్గొన్నారు.

**బాల్క సుమన్ గెలవాలని మైసమ్మకు పూజలు**

చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ బొక్కలగుట్ట శివారులోని గాంధారి కోటలో గల మైసమ్మ ఆలయంలో రైతు వేదిక కో-ఆర్డీనేటర్ బలికొండ కిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూజలు చేశారు. అనంతర ఇంటింటికీ తిరి ప్రచారం చేశారు.


మందమర్రిరూరల్ :ఆదిల్ పేట్ గ్రామంలో..